కర్నూలు | నంద్యాల
వార్త
14 ఆగస్టు, 2024 బుధవారం పేజీలు 4

ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి..!

- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

ఆదోని,ఆగస్టు 13,ప్రభాతవార్త
ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. బిజెవైఎం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుండి ఆదోని ఏరియా ఆసుపత్రి వరకు జాతీయ జెండాలతో భారీఎత్తున తిరంగ యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ జాతీయ జెండాను గౌరవించన వాళ్లు దేశంలో ఉండడం అనవసరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు అవుతున్నందున ప్రతి వ్యక్తి తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారన్నారు. జాతీయ జెండాను గతంలో కేవలం విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రమే ఎగురవేసే పరిమితి ఉండేదని కానీ మోడీ ప్రభుత్వం అందరికి తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసుకునే అవకాశాన్ని కల్పించారన్నారు. ప్రధాని మోడీ సారథ్యంలో దేశంలో ప్రజలందరు జాతీయ జెండాను గౌరవించి జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. అలాగే లక్షల మంది దేశ భక్తులు స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన ఫలితంగా నేడు ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మనం అనుభవిస్తున్నామన్నారు. మనం వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, జనసేన ఆదోని సమన్వయకర్త మల్లప్ప, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కేశవరం చౌదరి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్, అసెంబ్లీ కోకన్వినర్ నాగరాజుగౌడ్, మధుసూదనశర్మ, చిన్న, కిట్టు, మల్లికమ్మ, జిల్లా కార్యదర్శి రమాకాంత్, యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్, మండల అధ్యక్షులు గోపి, పట్టణ అధ్యక్షులు జిందే సాయి, శ్రీకాంత్, రాహుల్, రమేష్ ఆచారి, నాగార్జున, రంగనాథ్‌రెడ్డి, బెస్త నాగరాజ్, అబ్బాస్ అలీ, వైపి వీరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగళగిరిలో ప్రజావినతుల కార్యక్రమం

కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 13, ప్రభాతవార్తః
మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొని వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన అర్జీదారులు తమ సమస్యలను చెప్పుకోగా గ్రీవెన్స్‌లో వున్న నేతలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులతో సమస్యలను పరిష్కరించాలని ఫోన్‌చేసి చెప్పారు. పరిష్కరించదగిన అర్జీలకు వెంటనే పరిష్కార మార్గాన్ని చూపి అర్జీదారులకు ఆ విషయాన్ని తెలియజేశారు. ఈసందర్భంగా గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలు పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన చింతల శేషగిరిరావు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తు గత వైసీపీ చేపట్టిన సమగ్ర రీసర్వేలో ఏకపక్షంగా నిర్ణయించి తమ భూమి 30 సెంట్లను మాజీ మంత్రి విడతల రజని అనుచరుడు మండలస్థాయి వైసీపీ నాయకుడు అనుంగుల పేరుమీదకు మార్చారని తమ భూమి తమకు ఇప్పించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ స్థలంలో దౌర్జన్యంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారని అక్రమనిర్మాణాలకు మున్సిపల్ అధికారులు పరోక్షంగా సహకరించారని దయచేసి తమ స్థలంలో సింగారం గోపీ తండ్రి అప్పలస్వామి కట్టిన అక్రమనిర్మాణాలను తొలగించాలని విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన గంట సరస్వతి విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లా గరివిడి మండలం నీలాద్రిపురానికి చెందిన సారిపాక నర్సమాంబ విజ్ఞప్తి చేస్తు తమ భూమి 21 ఎకరాల 15 సెంట్లను రెవిన్యూ అధికారులు కబ్జాదారులతో కుమ్మకై తమ భూమి రికార్డుల్లో లేకుండా మాయం చేసి భూమిని కొట్టెయాలని చుస్తున్నారని గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు. వృద్ధాప్యంలో వున్న తనకు న్యాయం చేయాలని ఆమె వాపోయారు. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో తాము టిడిపి కార్యకర్తలమన్న ఉద్దేశంతో రేషన్ షాపులను గత ప్రభుత్వం తొలగించిదని, గత ప్రభుత్వం తొలగించిన దుకాణాలను తమకు కేటాయించాలని అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పాత రేషన్ డీలర్లు అర్జీలు ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన నియమకాల్లో చాల అవకతవకలు జరిగాయని అందులో భాగంగా పిహెచ్‌సి, సిహెచ్‌సిలతో పాటు డిహెచ్‌లలో నియమించిన ల్యాబ్ టెక్నిషియన్‌ల ఉద్యోగాలను నకిలీ ధృవపత్రాలతో పొందారని 2020 నుండి 2023 మధ్య నకిలీ ధృవపత్రాలతో అర్హత పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని కిరణ్‌కుమార్ గ్రీవెన్స్‌లో కోరారు. వీటితో పాటు పలువురు నిరుద్యోగులు తమకు ఉద్యోగాలు కల్పించాలని రాగా, పింఛన్‌కల్పించాలని మరికొందరు లబ్దిదారులు వేడుకున్నారు. నామినేటెడ్ పదవుల కోసం నేతలు వినతులు ఇచ్చారు. సిఎం రిలీఫ్ ఫండ్, విదేశీ విద్యాకానుక, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఇలా అనేక వినతులను సంబంధిత మంత్రులు అధికారులకు పంపించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని మంత్రి టీజీ

కత్తి మీది సాములా.. పోలీస్ బదిలీలు..!

- అడిగిన వారందరిని సిఫారసు చేస్తున్న నాయకులు
- పైరవీలతో పోస్టింగ్ ఇస్తే లా అండ్ ఆర్డర్‌కు సమస్య
- ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా సమర్థత బట్టి పోస్టింగ్స్ - డీఐజీ ప్రవీణ్

పోలీస్ శాఖలో బదిలీలు చేయడం ఉన్నతాధికారులకు కత్తిమీది సాములా తయారైంది... ప్రతి బదిలీ వెనక రాజకీయ ఒత్తిళ్లు ఉండే అవకాశం ఉంది. అలాగని పూర్తిగా నాయకుల రికమండేషన్లకే ప్రాముఖ్యమిస్తే... శాంతిభద్రతలు ఏమవుతాయన్న భావన ఉన్నతాధికారులలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితులలో నాయకుల ఒత్తిళ్లను కాదనలేక... ఇతర కారణాలు చూపుతూ అర్హులైన అధికారులకు పోస్టింగ్ ఇస్తున్నారు. ఈ వ్యవహారంలో ఎక్కడ ఏ మాత్రం బెడిసినా ప్రభుత్వానికి సహకరించడం లేదనే అపవాదు వస్తుంది. ఇటు నాయకుల ఒత్తిళ్లు.. అటు శాంతి భద్రతల పరిరక్షణ.. ఈ నేపథ్యంలో నాయకుల ఒత్తిళ్లను పరిశీలిస్తూనే శాంతి భద్రతలను పరిరక్షించే విధంగా బదిలీలు చేయడం ఉన్నతాధికారులకు పరీక్షగా మారింది.

కర్నూలు, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. వైయస్సార్సీపి అధికారంలో ఉన్నప్పుడు వారికి అనుకూలంగా ఉన్న అధికారులకు.. అందులోనూ కొన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేసిందని విమర్శలు ఎదుర్కొంది. అందులో భాగంగా కొందరికి మాత్రమే మంచి పోస్టింగ్ ఇచ్చి.. చాలా మందిని అర్హత ఉన్నా లూప్‌లైన్‌లో ఉంచారు. ఇప్పుడు టీడీపీ టైం కావడంతో వారికి అనుకూలురైన అధికారులకు సమయమం వచ్చిందనుకోవచ్చు. అందులో భాగంగా తాజా బదిలీలలో తమకు అనుకూలమైన అధికారులను తెచ్చుకునేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. అయితే నాయకులు తమకు నమ్మకమైన వ్యక్తి అనే వారికి రికమండేషన్ చేస్తున్నారు. అందులో సదరు అధికారుల పనితీరు, అర్హతలను పరిగణలోకి తీసుకోవడం లేదు. దీంతో నాయకుల రెకమండేషన్ల మేరకు బదిలీలు చేయాలంటే ఉన్నతాధికారులకు తలకు మించిన భారంగా మారింది. కాని కానిస్టేబుల్, ఎస్సై, సీఐ, డీఎస్పీ ఇలా ప్రతి స్థాయి లోనూ రాజకీయ జోక్యం ఉందనే వాదన వినిపిస్తోంది. నాయకులు చెప్పిన వారిని నియమిస్తూ పోతే...

• వివరాలు 2లో

సిఫారసు కన్నా సమర్థతకే ప్రాధాన్యం - డిఐజి కోయ ప్రవీణ్

ప్రస్తుతం జరుగుతున్న పోలీస్ అధికారుల బదిలీలలో రాజకీయ ఒత్తిళ్లు ఎన్ని ఉన్నప్పటికీ అధికారుల అర్హతను బట్టి పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలలో రాజకీయ నాయకుల ఒత్తిళ్ల మేరకు పనులు జరుగుతున్నాయని చర్చ జరగడంపై డీఐజీ కోయ ప్రవీణ్‌తో ప్రభాతవార్త మాట్లాడగా... ఇలాంటి సిఫారసులు వస్తూనే ఉంటాయన్నారు. అలాంటి రెకమెండేషన్లలో కూడా అర్హులైన వారిని గుర్తించి, వారికి మాత్రమే పోస్టింగ్ ఇస్తామన్నారు. రికమండేషన్‌తో వచ్చిన అధికారి పనితీరు, సమర్థత సరిపోదనుకుంటే బదిలీ చేయడం లేదన్నారు. ఆ స్థానంలో రికమండేషన్‌తో సంబంధం లేకుండా సమర్థులైన అధికారులను నియమిస్తామని డీఐజీ ప్రవీణ్ చెప్పారు. కాగా శాంతి భద్రతల పరిరక్షణ ప్రధానంగా భావించి బదిలీలు చేస్తామన్నారు. పోలీస్ స్టేషన్లో క్రైమ్ రేటు సమస్యాత్మక ప్రాంతాలు లాంటి విషయాలను ప్రమాణాలుగా తీసుకొని అందుకు తగిన సమర్థులైన అధికారులను నియమిస్తున్నామన్నారు. అధికారుల పనితీరు దృష్టిలో పెట్టుకొని బదిలీలు ఉంటాయని డీఐజీ కోయ ప్రవీణ్ వివరించారు.

నాటుసారాను నివారించండి.. సారూ..!

: జోరుగా తయారు.. విక్రయాలు.. నిద్రమత్తులో సెబి అధికారులు
: అడ్డుఅదుపు లేకుండ తరలివస్తున్న కర్నాటక మద్యం
: మొక్కుబడి చర్యలకు అధికారులు పరిమితం

మనిషి జీవితం సర్వనాశనం కావడానికి దుర్వాసనాలే కారణమని పురాణాల నుండి నేటి వరకు జగమెరిగిన సత్యమే. మద్యం, పేకాట, మట్కా, వ్యభిచారం వంటి దుర్వాసనాల బారిన పడి యువత తమ నూరేళ్ల జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటు న్నారు. చెడు అలవాట్లకు బానిసలుగా మారి ఆర్థిక, సామాజిక, కుటుంబాల పరంగా నష్టపోతున్నప్పటికి మారడం లేదన్నది జగమెరిగిన సత్యం. దుర్వాసనాలలో మద్యపానం వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా చితికి పోతున్నారు. మద్యపాన ప్రియులు నష్టపోతున్నప్పటికి వాటిని విక్రయించే వారు మాత్రం బడాబాబులుగా మారి ఆర్థికంగా బలపడుతున్నారు.

ప్యాపిలి ఆగస్టు 13ప్రభాతవార్త: పేద ప్రజలకు మత్తును అందించే నాటుసారా తయారీని కుటిర పరిశ్రమగా చేసుకుని జీవిస్తున్న వారి సంఖ్య చాంతాడులా పెరిగిపోయింది. నాటుసారా, అక్రమ మద్యం నివారణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెబి సంస్థ నిర్వీర్యంగా మారుతోంది. అడపదడప దాడులు చేయడం గతంలో కేసులు నమోదు అయిన వారిని తీసుకుని రావడం సారాయిని పెట్టడం కేసులు పెట్టడం కోర్టుకు తీసుకుని వెళ్లడం చేస్తున్నారే తప్ప నిర్మూలన దిశగా పని చేయడం లేదన్నది జగమెరిగిన నగ్నసత్యం. నాటుసారా అంటే ప్యాపిలి మండలం గుర్తుకు వచ్చే విధంగా గ్రామాలలో నాటుసారా తయారు అవుతుందంటే అతిశయోక్తి కాదు. మండలంలోని బూరుగుల, రాచర్ల, జలదుర్గం, ఊటకొండ, జలదుర్గం, సీతమ్మతాండ, అలేబాద్ తాండ, నేరెడుచర్ల, ప్యాపిలి పట్టణంలో నాటుసారా ఏరులై పారుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్యాపిలి మండంలోని సీతమ్మతాండ, అలేబాద్‌తాండల నుండి ఇతర ప్రాంతాలకు నాటుసారా తరలిస్తున్నారంటే ఏ స్థాయిలో తయారు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. పనులు చేసి దాచుకున్న డబ్బులను కూడ తీసుకుని వెళ్లి తాగుతున్నారని మహిళలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో నాటుసారా విచ్చలవిడిగా విక్రయాలు, తయారు జరుగుతున్నప్పటికి షరామాములే అన్న రీతిలో సంబంధిత అధికారులు వ్యవహరించడం శోచనీయం. నాటుసారాకు చెక్కు పెట్టేదెప్పుడు అన్న చర్చలు నడుస్తున్నాయి. నాటుసారాకు తోడు కర్నాటకు మద్యం బుడ్డిల సరఫరా అధికంగా సాగుతోందని పలు గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. నాటుసారా, అక్రమ మద్యం నివారణ కోసం ప్రత్యేకంగా డిపార్టు మెంట్ ఉన్నప్పటికి నివారించలేక పోవడానికి సిబ్బంది కారణమని, వారికి తెలియ కుండ సారాను తయారు చేయడం, విక్రయించడం అసాధ్యమనే వాదనలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైన పేద, మధ్యతరగతి కుటుంబాల పాలిట శాపంగా మారిన నాటుసారా మహమ్మరిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ప్రజలు కోరారు.

వాడవాడలా.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు..!

- న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టరు రాజకుమారి

నంద్యాల, ఆగష్టు 13, ప్రభాతవార్త ప్రతినిధిః
ప్రజల్లో దేశభక్తి ఉట్టిపడేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. మంగళవారం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని పురస్కరించుకొని పర్యాటకశాఖ అధ్వర్యంలో టెక్కెమార్కెట్ యార్డు నుండి గాంధీచౌక్ వరకు జిల్లా కలెక్టరు రాజకుమారితో కలిసి జెండా ఊపి భారీ ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు సి విష్ణుచరణ్, డిఆర్వో పద్మజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశమంతా ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారని ప్రతి ఒక్కరు దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహానీయుల జీవిత గాథలు గుర్తుచేసుకొని దేశ అభివృద్ధికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో కులాలు, మతాలు విభిన్నజాతులు మమేకమై దేశపురోభివృద్ధికి పాటుపడాలన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ సత్సంకల్పంతో ప్రధానమంత్రి హర్ ఘర్ తిరంకా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి ప్రతిఒక్కరు పాల్గొనేలా పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఈకార్యక్రమంలో అందరు పాల్గొనేలా సిఎం ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర దిశ నిర్దేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో నిర్వహించిన భారత జాతీయ జెండా బారీ ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులు, జిల్లా అధికారులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకోవడం సంతోషదాయకమన్నారు. హమారా సంకల్ప వికసిత్ భారత్ నినాదంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఈనెల 15వ తేది వరకు వాడవాడలా విజయవంతంగా నిర్వహించుకోవాలని కలెక్టరు పేర్కొన్నారు. జాయింట్ కలెక్టరు విష్ణు చరణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులతో 100 మీటర్ల జాతీయ పతాకంతో టెక్కెమార్కెట్ యార్డ నుండి గాంధీచౌక్ వరకు ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలందరు భాగస్వాములు కావాలని సూచించారు. హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో ప్రతి ఒక్కరు జాతీయ జెండాతో సెల్ఫీదిగి అప్లోడ్ చేసి సర్టిఫికెట్ కూడ పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ శివారెడ్డి, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేకతార్ చేసిన ట్రాన్స్‌కో...

మిడుతూరు, ఆగస్టు13, ప్రభాతవార్త;
సాక్షాత్తు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఇచ్చిన ఆదేశాలను ట్రాన్స్‌కో అధికారులు బేకతార్ చేయగా, మరి సామాన్యుల పరిస్థితి ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోలేని పరిస్థితి. మండలకేంద్రమైన మిడుతూరులోని సర్వజన వైద్యశాలలో ఆస్పత్రి డెవలప్‌మెంట్‌పై జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అక్కడి నుంచి మోడల్ పాఠశాలకు చేరుకున్నారు. అయితే మోడల్ పాఠశాల, ఈ పాఠశాల మహిళా హాస్టల్, కస్తూర్బా పాఠశాలలు ఒకే కాంపౌండ్‌లో ఉన్నాయి. అయితే ఈ కాంపౌండ్‌లో విద్యుత్ లేక సాయంత్రం కాగానే చీకటి పడి కనీసం బయటికి రావడానికికూడా చాలా ఇబ్బందికరంఆ ఉంటుంది. ఈ కటిక చీకటిలో ఎదురు ఉన్న మనిషి కూడా గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. అంతేగాకుండా ఈ పాఠశాలల ఆవరణలో ప్రారంభానికి నోచుకోని గ్రామ సచివాలయ భవనాలు ఉన్నాయి. ఈ భవనాలు ఈ పాఠశాలలకు పది అడుగుల దూరంలోనే ఉన్నాయి. రాత్రి సమయంలో ఈ భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయని పలువురు అంటున్నారు. కొందరు ఈ భవనాల్లోకి ప్రవేశించి తమ కార్యక్రమాలకు అనుకూలంగా మార్చుకుంటున్నారని, ఇక్కడి నుంచి సెల్‌ఫోన్‌ల వైపై ని కూడా ఉపయోగిస్తున్నారని తెలిసింది. ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు, బల్బులను ఏర్పాటు చేస్తే కొంతలో కొంతైనా విద్యార్థినీలకు ఇబ్బందులులేకుండా ఉంటాయి. గ్రామం వెలుపల ఈ పాఠశాలలో ఉన్నందున ఆవరణలో నిరంతరం విషపురగుసంచారం అధికంగా మారింది. అక్కడ సిబ్బంది నడవాలంటే కూడా ప్రమాదకరంగా ఈ ప్రాంతం ఏర్పడింది. విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి సమస్యను ట్రాన్స్‌కో అధికారులకు చెప్పి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఇది జరిగి వారం రోజులు అవుతున్నా ట్రాన్స్‌కో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు లేదు. ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి పీఏ ద్వారా ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరినా ట్రాన్స్‌కో అధికారులు లెక్కలేనితనాన్ని బయట పెట్టినట్లు అయ్యింది. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి పాఠశాలల ఆవరణలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లాఎస్‌పి బిందుమాధవ్

మంత్రాలయం,ఆగస్టు 13,ప్రభాతవార్త:
మంత్రాలయం మండలంలోని తుంగభద్ర నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లాఎస్‌పి బిందుమాధవ్ అన్నారు. మంగళవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదీతీర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ తుంగభద్ర నదిలో నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న కారణంగా భక్తులు,ప్రజలు చాల్లా జాగ్రత్తగా ఉండాలన్నారు. రెవిన్యూ,పోలిస్ అధికారులు నదీతీర ప్రాంతాన్ని నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులు నదిలో పుణ్య స్నానాలు ఆచరించడానికి వెళుతున్న కారణంగా ఎవరిని కూడా స్నానానికి అనుమతించరాదన్నారు. నదీప్రవాహ వివరాలను ఎస్‌డిఆర్ఎఫ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 18వ తారీఖు నుండి శ్రీ రాఘవేంద్రస్వామి 353వ ఆరాధనోత్సవాలు జరుగుతున్నందున అధికారులు బందోబస్తు పగడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. చిన్నపిల్లలు, భక్తులు నదిలోకి వెళ్ళకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాలు,భక్తుల క్యూలైన్‌లు,ప్రోటోకాల్ వివరాలు సేకరించారు. పోలిస్ అధికారులకు తగు సలహాలు,సూచనలు చేశారు. వీరివెంట ఆదోని డిఎస్‌పి సోమన్న,ఎస్‌బి సిఐ నాగరాజుయాదవ్,సిఐ రామాంజులు,ఎస్ఐలు గోపినాథ్,కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

అడవి పందుల దాడిలో మొక్కజోన్న పంట నాశనం

: కౌలు రైతులకు కన్నీటి కష్టాలు

ఆత్మకూరు,ఆగష్టు13,ప్రభాతవార్త: కంటికి కన్నురెప్పల కాపాడుకుంటూ పొట్టకూటి కోసం రాత్రిపవలు శ్రమించి నమ్ముకున్న కర్షకుని కష్టానికి చివరకు అడవి పందుల దాడిలో చేతికి వచ్చిన పంట సర్వనాశనం కావడంతో కౌలు రైతులు కన్నీటి కష్టాలు మిగిలాయని చెప్పవచ్చు. మండల పరిధిలోని కరివేన గ్రామానికి చెందిన అచెమ్మ గారి రమణయ్య అనే కౌలు రైతు 5ఎకరాల భూమి కౌలుకు తీసుకోని ఖరీఫ్ సిజన్‌లో మొక్కజోన్న పంటను సాగు చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో ఒకేసారి అడవి పందుల మంద తమ పొలంలో దాదాపుగా పంటను నాశనం చేసిన్నట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అడవిపందుల దాడులో నష్టపోయిన కౌలు రైతులకు అడవి శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని రైతు అధికారులను కోరారు. ఏదిఏమైన్నప్పటికి అప్పులు చేసి రైతన్నలు పంటలు సాగు చేసుకుంటూ అడవి సమీపంలో ఉండడంతో వన్యప్రానులు జన సంచారంలోకి వచ్చి రాత్రివేళ సమయంలో తమ పంటలను నాశనం చేస్తున్నాయని గుర్తు చేశారు. అటవీశాఖ అధికారులు నష్టపోయిన కౌలు రైతులందరికి నష్టపరిహారం చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలని కౌలు రైతు రమణయ్య మంగళవారం పొలంలో సాగు చేసిన అడవి పందుల దాడికి నష్టపోయిన పంటను మీడియా ముందు చూపించారు.

రవాణశాఖ అధికారుల నిబంధనలు ఉల్లంఘన చేస్తే చర్యలు తప్పవు

: రెండు ప్రవేట్ పాఠశాలలో బస్సులు సీజ్
: ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇంచార్జీ ఇన్స్పేక్టర్ బి.సుబ్బయ్య
: ప్రతి వాహనదారుడు తప్పని సరిగ్గా నిబంధనలు పాటించాలి

ఆత్మకూరు,ఆగష్టు13,ప్రభాతవార్త: ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల ప్రయాణంపై ప్రవేట్ బస్సులను నిబంధనలను ఉల్లంఘన చేస్తే చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్స్పేక్టర్ ఇంచార్జీ సుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా డిటిఓ స్పేషల్ డ్రైవ్ కార్యక్రమంను నిర్వహించి ప్రవేట్ బస్సులను తనీఖీ చేపట్టారు. ఈ తనీఖీలలో ఆత్మకూరు పట్టణంలోని ఆదిత్య, ప్రవేట్ పాఠశాలలకు చెందిన రెండు బస్సులను సీజ్ చేయడం జరిగిందని వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు లైసెన్సు ప్రవేట్ బస్సులకు పిట్ నెస్ సర్టిపికేట్, ట్యాక్సీ, ఇన్సురేన్సు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలని తెలిపారు. ఆదిత్య ప్రవేట్ పాఠశాలలో ఎపి21 టిఏ 1728, ఎపి 21 టిడి 0097 బస్సులను సీజ్ చేశామని

వివరించారు. ఈ ప్రవేట్ పాఠశాల బస్సుల తనీఖీలలో భాగంగా బ్రహ్మణకొట్కూరు, నందికొట్కూరు, ఆత్మకూరు, పాములపాడులతో పాటు పలు మండలలో విస్తృతంగా తనీఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్కూలు విద్యార్థులను స్కూలుకు తీసుకెళ్లే సమయంలో డ్రైవర్లకు నిబంధనలు తప్పని సరిగ్గా పాటించాలని తెలిపారు. ఏదైన రోడ్డు ప్రమాదం జరిగే విదంగా డ్రైవింగ్ చేస్తే లైసెన్సు రద్దుచేస్తామని చెప్పారు. రవాణశాఖ అధికారుల ఆదేశాల మేరకు స్పేషల్ డ్రైవ్ క్రింద ప్రత్యేక తనీఖీలు నిర్వహించడం జరిగిందని మోటర్ వెహికల్ ఇన్స్పేక్టర్ వివరించారు.

కత్తి మీది సాములా.. పోలీస్ బదిలీలు..!

(మొదటి పేజీ తరువాయి) :

అసలు పని చేసే వారెవరు.. అనే ప్రశ్నకు సమాధానం దొరకదు. అందుకే పోలీసు ఉన్నతాధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లను పరిశీలిస్తున్నారు. నాయకులు సిఫారసు చేసిన అధికారి అర్హతలు కూడా పరిశీలిస్తున్నారు. అతని పనితీరు, అర్హత బాగుంటే రికమండేషన్‌కు విలువ ఇచ్చినట్లే పోస్టింగ్ ఇస్తున్నారు. అయితే రికమండేషన్ తెచ్చుకున్న అధికారి పనితీరు బాగోలేక, ట్రాక్ రికార్డు సరిగా లేకపోతే పోస్టింగ్ ఇవ్వడం లేదు. అందుకు ఒక ఉదాహరణగా కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై ఒక అధికారి వస్తాడని బాగా ప్రచారం జరిగింది. గతంలో కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఆయన పనిచేశారు. మరో నాలుగైదు నెలల్లో డిఎస్పీగా ప్రమోషన్ కూడా పొందనున్నారు. ఆయన కచ్చితంగా కర్నూల్ ఫోర్ట్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఇన్స్పెక్టర్‌గా వస్తాడని చర్చ జరిగింది. అయితే తర్వాత జిల్లా ఎస్పీ ఆ విషయం పట్ల అయిష్టత చూపించాడని చర్చ జరిగింది. ఆ తర్వాత రికమండేషన్ ఒత్తిడి పెరిగిందని.. ఆయనకే పోస్టింగ్ వస్తుందని అనుకున్నారు. ఇలా సదరు అధికారి పైరవీలకు సంబంధించి బాగా ప్రచారం జరిగింది. ఆ ప్రచారంతో ఉన్నతాధికారుల నిజాయితీపై కూడా అనుమానాలు వచ్చాయి. కానీ సదరు అధికారి అక్కడికి బదిలీ కావడం లేదని, ఆపేశామని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు, ఇలా రికమండేషన్లు ప్రాతిపదికగా కాకుండా అధికారుల పనితీరునే ప్రాతిపదికగా తీసుకొని బదిలీలు చేసేందుకు అధికారులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. నాయకుల రికమండేషన్‌కే విలువ ఇస్తే భవిష్యత్తులో ఏదైనా సమస్య వస్తే... అదే నాయకులు మేము చాలా చెప్తాం.. సాధ్యాసాధ్యాలు చూసుకోవాల్సిందే అధికారులు కదా... అంటూ నిందిస్తారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఉన్నతాధికారులు ముందుకు పోతున్నారు. ఈ మధ్యకాలంలో కానిస్టేబుళ్ల బదిలీల విషయంలో కూడా జిల్లా ఎస్పీకి ఒత్తిళ్లు వచ్చినట్లు సమాచారం. ఇక ఎస్ఐల బదిలీల్లో సరే సరే ఈ విధంగా జిల్లా ఎస్పీకి, కర్నూలు రేంజ్ డీఐజీకి అధికారుల బదిలీలు తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్నాయి.

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలు పాటించాలి

పాములపాడు, ఆగష్టు 13, ప్రభాతవార్త: ప్రైవేట్ పాఠశాలల బస్సులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టరు సుబ్బయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై నంద్యాల డిటివో శివారెడ్డి అదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లు తప్పని సరిగా లైసెన్సు కలిగి ఉండాలని, బస్సులో అటెండరు, పాస్ట్ఎయిడ్ బాక్సు, అక్సిజన్ సిలిండర్, ఎమర్జేన్సీ డోర్ కలిగి ఉండాలన్నారు. పాఠశాల యజమాన్యాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ముప్పులేకుండా జాగ్రత్తలు పాటించాలని అదేశించారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. ఆయన వెంట సహాయకుడు శ్రీకాంత్ ఉన్నారు.

భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు

- డిప్యూటీ తహశీల్దార్ మహేష్

పెద్దకడుబూరు,ఆగస్టు 13,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో వివిధ గ్రామాల్లో రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ నెల 16వ తేదీ నుండి వచ్చే నెల 20వరకు గ్రామాల వారిగ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ మహేష్ మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులు అర్జీల రూపంలో తమ భూసమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. 16వ తేదీన తారాపురం,20న గవిగట్టు,22న రంగాపురం,23న నౌలకల్,24న చిన్నకడుబూరు,27న బాపులదొడ్డి,29న పీకలబెట్ట, 31న హులికన్వి,సెప్టెంబరు 3న బసలదొడ్డి,4న మేకడోన,5న ముచ్చిగిరి,6న కంబదహాల్,11న కల్లుకుంట,12న జాలవాడి,13న చిన్నతుంబళం,17న హెచ్ మురవణి,కొత్త గొల్లదొడ్డి,18న దొడ్డిమేకల,గంగులపాడు,రాగిమాన్‌దొడ్డి,19న హనుమాపురం,20వ తేదీల్లో పెద్దకడుబూరులో జరిగే రెవెన్యూ సదస్సులో ముగుస్తాయని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శ్రీశైలదేవస్థానం వైధ్యశాలకు మందులు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు13,ప్రభాతవార్త

శ్రీశైలందేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైధ్యశాలకు మందులను విరాళంగా హైదరబాధ్ వనస్థలిపురం వాస్తవ్యులు మహేష్‌గౌడ్,కొత్తపేట లక్ష్మణ్ ఇరువురు దాతలు పలు రకాల మందులను విరాళంగా అందజేసారు.ఈ మేరకు దేవస్థాన వైధ్యశాలలో విధులు నిర్వర్తిస్తున్న అపోలో వైధ్యులు శశిధర్‌రావు,కిషన్‌లకు ఈ మందులను అందజేసారు.ఈ సందర్భంగా దాతలు మాట్లడుతూ ఈ ఔషదాల రూ.2లక్షల 80వెల విలువ గల మందులను ఉచితంగా అందజేయడం జరిగిందని దాతలు తెలిపారు.కాగా తాము అందించిన మందులు దేవస్థానం సిబ్బందికి,స్థానిక ప్రజలకు,భక్తులకు ఉచితంగా మందులు పంపిణి జరగడం తమకు ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరుగుతుందని పేర్కన్నారు.అదే విధంగా తాను శ్రీస్వామిఅమ్మవార్లకు భక్తునిగా,సేవకునిగా ఉండడం తమకు ఎంతో తృప్తిని ఇవ్వడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వైధ్యశాల సిబ్బంది కోటిలింగమ్మ,అన్నదానం జి.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సమయం వృధా చేసుకోకండి

పత్తికొండ,ఆగస్టు 13,ప్రభాతవార్త : పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండ శ్రద్ధగా చదువుకోవాలని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్నారని వారి ఆశలను నెరవేర్చాలన్నారు. ఇప్పటి నుంచే ప్రతి సజ్జెక్టులో ఉదయం,సాయంత్రం ఏమి నేర్చుకుంటున్నారో డైరీలో రాసుకుని వచ్చి మీ టీచర్లకు చూపించాలన్నారు. మీరు మంచి మార్కులను సాధించాలని,సంస్కారవంతులుగా తయారైతే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భ్రమరాంబ,పాఠశాల బోధన సిబ్బంది,బోధనేతర సిబ్బంది వున్నారు.

హొళగుందలో హర్ ఘర్ తిరంగ్

హొళగుంద,ఆగస్టు 13,ప్రభాతవార్త

మండల కేంద్రమైన హొళగుందలో హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం బిజెపి,మండల కమిటీ,బిజెవైఎం ఆధ్వర్యంలో కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు ఏఈఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద,సీనియర్ నాయకులు జక్కన్నచారి,బిజెవైఎం అధ్యక్షుడు బసవ,చిన్న,మండల వైస్ ప్రెసిడెంట్ వీరేష్,మండల ప్రధాన కార్యదర్శి ఉలిగన్న,మహేష్,దుర్గప్ప,ఆంజనేయ,కాలప్ప,ఆదెప్ప,కిసాన్ మోర్చ అధ్యక్షులు బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నింధితులను వెంటనే అరెస్టు చేయాలి

ఆలూరు,ఆగస్టు 13,ప్రభాతవార్త

ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసులో నింధితులను వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో పీర్లపండుగ సందర్భంగా గ్రామంలోని మాదిగ కులస్తులపై జరిగిన దాడి ఘటనలో నమోదైన ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసులో ముద్దాయిలుగా ఉన్న నింధితులను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. నింధితులపై కేసు నమోదై డిఎస్పీ విచారణ ముగిసినప్పటికీ ఇంకా నింధితులను అరెస్టు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో దళితులపై దాడులు చేయడం వ్యవస్థలను ఉపయోగించుకుని రాజీల కోసం ప్రయత్నం చేయడం,కౌంటర్ కేసులు బనాయించడం సాధారణమైపోయిందని దళిత సంఘాల నాయకులు విమర్శించారు. గ్రామంలో దళితులను కూలీ పనులకు పిలవద్దని,ఎటువంటి లావాదేవీలు చేయొద్దని మాట్లాడుకుంటూ సామాజికంగా బహిష్కరించేలా వారు ప్రవర్తిస్తున్నారన్నారు. ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ మాదిగ,వీరేష్ మాదిగ,పకీరప్ప మాదిగ,దళిత సమాఖ్య నాయకులు నల్లమల్లేష్,సిద్దార్థ స్కూల్ చిదానంద,డివైఎస్ నాయకులు కన్నారావు,సినిమా మంగన్న,నాగరకన్వి వెంకటేష్,ఇంగళదహాల్ మల్లి,కెంచప్ప తదితరులు పాల్గొన్నారు.

కూటమీ నాయకులు జాతీయపతాకంతో బైక్‌ర్యాలి

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు13,ప్రభాతవార్త

శ్రీశైలం మండలం కూటమీ నాయకులు,కార్యకర్తలు మంగళవారంనాడు సుండిపెంట అంబేధ్కర్ సెంటర్ నుండి పూర్ణనంద అశ్రమం,పాతమార్కెట్,బండ్ల బజార్,కాకుల సెంటర్,పెట్రోలుబంకు,వెస్ట్రన్ కాలనీ,మీదుగా పురవీధుల్లో జాతీయపతాకంతో బైక్ ర్యాలిని నిర్వహించడం జరిగిది.బిజేపి కేంద్ర,రాష్ట్ర,నంద్యాల జిల్లా ఆధ్యక్షులు ఆదేశాల మేరకు హర్‌ఘర్ తిరంగ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగంది.ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండలం బిజేపి ఆధ్యక్షులు మాయాలూరి వేంకటేశ్వర్లు,సోమిశేట్టి మల్లికార్జున,గెల్లి వేంకటేశ్వర్లు,అలీటి మల్లికార్జున,చిక్కుడు చెట్టు వేంకటేశ్వర్లు,సాయిరాజ్,శ్రీను,జెడ్డా వేంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

20 లీటర్ల నాటుసారా స్వాధీనం

వెలుగోడు, ఆగష్టు 13, ప్రభాతవార్త:

మండలంలోని గుంతకందాల శివారులో నాటుసారా విక్రయి స్తుండగా రాజునాయక్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ భూపాలుడు తెలిపారు. మంగళవారం వెలుగోడు పోలీసు సిబ్బంది సమాచారం మేరకు గుంతకందాల శివారులో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. పాములపాడు మండలం గుండాలనట్టు గ్రామానికి చెందిన రాజునాయక్ అనే వ్యక్తి 20 లీటర్ల నాటుసారాను తీసుకొని గుంతకందాలలో విక్రయిస్తుండగా దాడులు చేసి నాటుసారాను స్వాధీనం చేసుకొని మోటార్ సైకిల్‌ను సీజ్‌చేసి నిందితున్ని అరెస్టుచేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. ఈదాడుల్లో ఏఎస్ఐ షేక్షావలి, సిబ్బంది సురేష్, రామ్‌నాయక్‌లు పాల్గొన్నారు.

బాధితుల జీబితాల్లో వెలుగులు నింపండి

- లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ పిలుపు
- గనంగా ప్రపంచ అవయవదాన దినోత్సవం

ఆదోనిటౌన్, ఆగస్టు13, ప్రభాతవార్త; అవయవదానం చేసి బాధితుల జీవితాల్లో వెలుగులు నింపాలని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ ఆవరణలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, ఐఎంఏ తరపున ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి హాజరై మాట్లాడారు. మనిషి చనిపోయిన తర్వాత కూడా మనిషి శరీరంలోని కొన్ని అవయవాలు ఇతరులకు దానం చేస్తే ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారని చెప్పారు. మన అవయవాలు వేరొకరికి దానం చేయడం వల్ల ప్రాణ దాతలవుతామన్నారు. ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో అవయవదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్, అవోపా సభ్యులు రఘు, ఈరన్నశెట్టి, వెంకటేశ్వర్లు, పద్మావతి ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటాలి -సిఐ మధుసూధన్‌రావు

వెల్దుర్తి,ఆగస్టు13,ప్రభాతవార్త

పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటాలని వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు విద్యార్థినీలకు సూచించారు.పట్టణ సమీపంలోని అంబేద్కర్ బాలికల గురుకులం పాఠశాలలో మంగళవారం డోన్ స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు మధు,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి సిఐ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల భావితరాలకు మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన నంద్యాల న్యాయవాది వాసగిరి క్రిష్ణలింగయ్య దంపతులను సిఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన,స్ఫూర్తి మధు,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,స్ఫూర్తి సభ్యులు మధు,మోహన్‌రెడ్డి,నారాయణస్వామి,జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి బలిజ శ్రీరాములు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

- అతి తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్
- ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళనలో ప్రజలు

బేతంచెర్ల, ఆగస్టు13, ప్రభాతవార్త: పట్టణంలోని వివిధ కాలనీల్లో విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్లు అతి తక్కువ ఎత్తులో అమర్చడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ఆయా కాలనీవాసులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సాయిబాబా గుడి సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఒక ఆవు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. దీంతో ప్రజల్లో మరింత ఆందోళన వ్యక్తమవుతుంది. పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను అధికారులు తగిన ఎత్తులో ఏర్పాటు చేసినప్పటికి రోడ్లు వేయడం ట్రాన్స్‌ఫార్మర్ల బరువుకు దిమ్మెలు కుంగిపోవడంతో వాటి ఎత్తు చాలా తగ్గిపోయింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ల వైపు ప్రజలు వెళ్లినా, ఏదైనా జంతువులు వెళ్లినా ప్రమాదానికి గురికావాల్సిందేనని ఆందోళన వ్యక్తమవుతుంది. అలాగే చాలా కాలంగా ఈ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదానికి కారణమని తెలిసినా అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం రక్షణ వలయాలు కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఇకనైనా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టి జంతువుల ప్రాణాలతోపాటు మనుషుల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

వార్త విలేకరి పై బనాయించిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి

- పత్రికా స్వేచ్ఛను కాపాడాలి : ఏపీయూడబ్ల్యూజే

బేతంచెర్ల, ఆగస్టు13, ప్రభాతవార్త: ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ ఆస్తులను ప్రజా స్వేచ్ఛను కాపాడడంలో భాగంగా వాస్తవాలను వెలికితీసే పత్రిక విలేకరుల పై స్వార్థంతో ఇచ్చే ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి వాస్తవాన్ని ప్రచురించిన బనగానపల్లె వార్త తెలుగుదినపత్రిక విలేకరి, ఏపీయూడబ్ల్యూజే నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు రామదాసురెడ్డి పై అక్రమంగా బనాయించిన కేసును వెంటనే ఎత్తివేయాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. బనగానపల్లె వార్త విలేకరిగా పనిచేస్తున్న ఎస్.రామదాసురెడ్డి అదే మండలంలోని జోలాపురం గ్రామంలో ఇటీవల అక్రమంగా ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన విషయం పై పంచాయతీరాజ్ అధికారులు విచారించి నిర్మాణాన్ని నిలుపుదల చేసిన విషయాన్ని ప్రచురించినందుకు అక్రమ కేసు నమోదు బనాయించడం దారుణమని వారన్నారు. సదరు మహిళ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపడితే అది అక్రమమని అధికారులు వెల్లడించిన విషయం పై వార్త పత్రికతోపాటు మరో దినపత్రికలో అధికారులు వెల్లడించిన విషయం ప్రచురితమైంది. దీని పై కక్షపూరిత ధోరణితో సదరు మహిళ బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అక్రమంగా వార్త విలేకరి రామదాసురెడ్డితోపాటు అతడి కుమారుడు గౌరి శంకర్ పై కేసు నమోదు చేయడం దారుణమన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నిజనిజాలు నిగ్గు తేల్చి కేసును ఎత్తివేయాలని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులోను ఇతరులు ఎవరైనా వారి స్వార్థం కోసం పాత్రికేయుల పై ఫిర్యాదులు చేస్తే వాటిని నిశితంగా పరిశీలించి తగిన విధంగా స్పందించే విధంగా క్షేత్రస్థాయి పోలీసులను ఆదేశించాలని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

కొలిమిగుండ్ల, ఆగస్టు13, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అధ్యక్షతన వహించిన ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఒక మంచి సంప్రదాయమని సీనియర్ విద్యార్థులు సాధించిన మార్కులు కన్నా మెరుగైన ఫలితాలు జూనియర్ విద్యార్థులు సాధించాలని తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకుని మంచి క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్య లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం కళాశాల వేడుకలకు అతిథిగా వచ్చిన మండల విద్యాశాఖ అధికారి టి.రాజయ్య మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ దశ చాలా కీలకమైందని విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను నేర్చుకోవాలని, వినయ విధేయతలతో మెలగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, 2024వ సంవత్సరం కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల తరుపున అధ్యాపకులు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది సంయుక్తంగా ఒక్కొక్క విద్యార్థికి రూ.3వేలు వంతున 8 మంది విద్యార్థులకు నగదు బహుమతులు మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారిని కళాశాల సిబ్బంది సన్మానించడం జరిగింది. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి, రామకృష , బాలఓబన్న, నాగమల్లేషుడు, రాజా దిలీప్ కుమార్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాది అవినీతిపై బహిరంగ విచారణ

క్రిష్ణగిరి,ఆగస్టు13,ప్రభాతవార్త : మహాత్మగాంది జాతీయ ఉపాదిహామీ పథకం పనులపై మంగళవారం రోజు గ్రామా పి.డి అమర్నాథ్‌రెడ్డి మండలకేంద్రమైన క్రిష్ణగిరి యన్.ఆర్.జి.యస్ కార్యలయం ఆవరణంలో అక్రమాలపై బహిరంగ విచారణ చేపట్టారు.గత వారం రోజులుగా గ్రామాల్లో చేసిన పనులపై డి.ఆర్.పిలు సర్వే నిర్వహించారు.ఈ వివరాలను చదివి వినిపించారు.మండలంలో రూ 69208 రూపాయలు అక్రమాలు జరిగినట్లు వారు సభ దృష్టికి తీసుకొని వచ్చారు.రూ 27 వేల రూపాయల పెనాల్టీని చూపించారు.పంచాయితీల వారిగా ఆగవేళి రూ2705,ఆలంకొండ రూ7488,అమకతాడు రూ31536,కంభాలపాడు రూ4745,కటారుకొండ రూ5451,క్రిష్ణగిరి రూ 6643,పోతుగల్లు 2897,టి.గోకులపాడురూ272,తొగర్చేడు 3470,ఎరుకల చెర్వు రూ4001 రికవరీ చేయాలని ఆదేశించారు.వీటిని సకాలంలో రికవరి చేయాలని ఆదేశి ంచారు.ఈ కారక్రమంలో అడిషనల్ పి.డి మాదవీలత,డి.వి.ఓ భాస్కర్,అంబుడ్స్‌మెన్ చంద్రశేఖర్,ఏ.పి.ఓ లక్ష్మన్న,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డు అసిసెంట్లు పాల్గొన్నారు.

ముంచిన మొక్కజొన్న

-అందోళనలో మొక్కజొన్న రైతులు

కొత్తపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త: వర్షాభావ పరిస్థితుల కారణంగా సరైన పంటలు పండక దిక్కుతోచని రైతులకు అధిక వర్షంతో అపార నష్టం కలిగింది. అధిక వర్షాభావంతో మొక్కజొన్న పంటలో నీరు అగి పంట ఎదుగుదల లేకపోవడంతో పంటను రైతులు దున్నెస్తున్నారు. కొత్తపల్లి మండలంలో 4654 హెక్టార్‌లలో మొక్కజొన్న పంటను సాగుచేశారు. ఎదురుపాడు గ్రామానికి చెందిన శారుక్ అనే రైతు కౌలుకు తీసుకొని నాలుగు ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగుచేశాడు ఇప్పటికే కౌలు సాగుకోసం దాదాపుగా రూ.1.5 లక్షలు ఖర్చుచేశాడు. పంట ఎదుగుదల లేకపోవడంతో పశువులకు మేతగా పంటను కోస్తున్నారు. అలాగే బోయ వెంకటేశ్వర్లు 1.50 ఎకరా, బోయ శ్రీకాంత్ ఎకరాలో సాగుచేసిన మొక్కజొన్న పంటను మంగళవారం ట్రాక్టర్‌తో దున్నేశారు. మొక్కజొన్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు నష్టాన్ని గుర్తించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వెలువడుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పంటలను దునే్నపరిస్థితులు ఉన్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి అదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నామ్‌కే వస్తేగా..శిక్షణా తరగతులు..!

:- శిక్షణా తరగతులకు పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్‌లు డుమ్మా..
:- విధుల పట్ల మారని పంచాయతీ కార్యదర్శుల తీరు..
:- పంచాయతీ కార్యదర్శులు ట్రైనింగ్‌కు వెళ్లారంటున్న వైనం..

తుగ్గలి,ఆగస్టు 13,ప్రభాతవార్త

మండల కేంద్రమైన తుగ్గలిలో ఎంపిడిఓ కార్యాలయం నందు ఇంచార్జ్ ఈఓఆర్‌డి గోపాల్ ఆద్వర్యంలో గ్రామ పంచాయతీలో విధులు,భాద్యతలపై శిక్షణా తరగతులను 3రోజుల పాటు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్దం చేశారు. అయితే శిక

అధికారుల పొంతన లేని సమాధానాలతో ఉక్కిబిక్కిరైన జడ్పీ సిఈఓ

జూపాడుబంగ్లా, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులకు రెండవ రోజైన మంగళవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జెడ్పీ సిఈ నాసరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్‌డి చక్రవర్తి ని మండలంలోని ఎన్ని సాలిడ్ మేస్టుమేనేజ్ మెంట్ షెడ్లు పనిచేస్తున్నాయని సిఈఓ ప్రశ్నించగా మూడు షెడ్లు పనిచేస్తున్నాయని సమాధానం ఇచ్చారు. ఈఓఆర్‌డి చెప్పిన సమాధానంతో సంత ృప్తి చెందని సిఈఓ ఎంపిడిఓ నూర్జాహాన్‌ను ఎన్ని

సాలిడ్ మేస్టుమేనేజ్ మెంట్ షెడ్లు ఉన్నాయని అడగా ఆమె వెంటనే 11 షెడ్లు ఉన్నాయని సమాధానం ఇచ్చారు. దీంతో ఒకరికోకరు చెప్పిన పొంతనలేని సమాధానలతో సిఈఓ ఉక్కిబిక్కిరి అయారు. దీంతో జడ్పీ సిఈఓ ఇద్దరు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, పారిశుద్ధ్యం పనులపై సర్పంచులు, కార్యాదర్శులు ప్రత్యేకమైన ద ృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గ్రామ పంచాయితీలోని 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి వారికి జీతాలు చెల్లించాలని ఆదేశించారు. చాలా మంది కార్యదర్శులకు వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసే విధానం తెలియక పోవడం విచారకమన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు సరిగా లేకపోతే సంబందిత గ్రామ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సెక్షన్ 45ను అతిక్రమించే సర్పంచులకు చెక్ పవర్ రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందన్నారు. అనంతరం జూపాడుబంగ్లాలోని సాలిడ్ వేస్టుమేనేజ్ మెంట్ షెడ్‌ను పరిశీలించిన ఆయన అసంత ృప్తి వ్యక్తం చేశారు. షెడ్ నిర్వాహణకు సంబందించిన రికార్డులు లేకపోవడంతో కార్యదర్శి శాంతయ్యపై సిఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణమ్మ, ఎంపిడిఓ నూర్జాహాన్, ఈఓపిఆర్‌డి చక్రవర్తి, సర్పంచులు మోటు బాలయ్య,నాగిరెడ్డి, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్‌లకు రెండోరోజు శిక్షణ తరగతులు

ఆదోని రూరల్,ఆగస్టు 13,ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ దగ్గర పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్‌లకు మంగళవారం రెండోరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు సిఆర్‌పి నాగరాజు,టిఓటిలు నాగరాజు,విజయలక్ష్మి,ఈఓపిఆర్‌డి నాగరాజు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు. శిక్షణలో భాగంగా వర్మీ తయారు చేయు విధానాన్ని తయారు చేసి చూపించడం జరిగింది.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

పత్తికొండ,ఆగస్టు 13,ప్రభాతవార్త

ఆటోడ్రైవర్లు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పత్తికొండ టౌన్ సిఐ జయన్న హెచ్చరించారు. మంగళవారం ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల గురించి,వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన నియమ,నిబంధనల గురించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు.

నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు13,ప్రభాతవార్త

లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

పంటపొలాలకు హంద్రీనీవా నీటిని విడుదల చేయండి

దేవనకొండ,ఆగస్టు 13,ప్రభాతవార్త

పందికోన రిజర్వాయర్ నుండి కుడి,ఎడమ కాలువల ద్వారా పంట పొలాలకు నీటిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్,మండల కమిటీ సభ్యులు యూసుఫ్ భాషా,మహబూబ్ భాషాలు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆద్వర్యంలో రైతులతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ మొదలై 80రోజులు కావస్తుందని సరైన వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి ఆయా సాగునీటి ప్రాజెక్టులకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం హంద్రీనీవా ద్వారా పంటపొలాలకు వెంటనే నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కర్నూలు-గుంటూరు హైవే నిర్మాణం సందర్భంగా హంద్రీనీవా కాలువ పూడ్చివేత అలాగే మల్లెపల్లి దగ్గర గండి నేపథ్యంలో కాల్వకు నీరు ఆలస్యంగా వస్తుందని పంటలకు సాగునీరు ఇచ్చే విషయంలో ఆలస్యం చేయకుండ సాగునీటిని విడుదల చేయాలని కోరారు. వెంటనే ప్రత్యేక శ్రద్ధ వహించి హంద్రీనీవా ద్వారా పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ,పల్లెదొడ్డి, కుంకనూరు రైతులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో హర్‌ఘర్ తిరంగాయాత్ర

మంత్రాలయం,ఆగస్టు 13,ప్రభాతవార్త: నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హర్‌ఘర్ తిరంగాయాత్ర నిర్వహించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి శ్రీ రాఘవేంద్రస్వామి సర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి ఈయాత్ర చేశారు.భారత్ మాతాకీజై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 77వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ప్రతి భారతీయుడు తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ చిన్నఈరన్న,మండల అధ్యక్షులు శ్రీకృష్ణ,బంగారయ్య,మెహబూబ్,ఈడిగ హనుమంతుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటలకు చీరలే రక్ష

కొత్తపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్తః మొక్కజొన్న పంటలకు చీరలే రక్షణగా నిలుస్తున్నాయి. కొత్తపల్లి మండలంలో పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన రైతు లింగస్వామి మొక్కజొన్న పంటకు పాలకంకి దశలో ఉండడం వల్ల పందుల బెడద నుంచి పంటను కాపాడుకునేందుకు తమ నాలుగు ఎకరాల గట్టు చుట్టు చీరలు కట్టారు. ఈయనతో పాట పలువురు రైతులు పంటను రక్షణగా చీరలు కట్టారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జంతువధ నిషేధం

కర్నూలు మున్సిపల్, ఆగష్టు 13, ప్రభాతవార్తః ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు నగరం నందు కబేళాలు మరియు అన్ని మాంసం దుకాణాలు మూసివేయాలని మాంసం అమ్మకం దారులకు తెలియజేశారు. ఎక్కడా కూడ జంతువులను వధించరాదని, మాంసం విక్రయించరాదు, అదేవిధంగా హోటల్స్, రెస్టారెంట్‌లు యందు మాంసం అమ్మరాదు. ఈ నియమాన్ని అతిక్రమించడం చట్టరీత్యా నేరం. ఈనియమాలను అతిక్రమించిన వారిపై భారీ జరిమాన విధించి వారియొక్క వ్యాపార లైసెన్సును రద్దుచేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగరపాలక అధికారులు పేర్కొన్నారు.

గుంతలు తవ్వారు.... వదిలేశారు

ఆదోనిలీగల్, ఆగస్టు13, ప్రభాతవార్త; పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రధాన రోడ్డు పక్కన కొందరు ఎయిర్‌టెల్ కనెక్షన్ల పేరిట భారీ గుంతలు తవ్వి అందులో కనెక్షన్‌ల వైర్లు పెట్టేసి అలాగే వదిలి వెళ్లారు. గుంతలు తవ్వి పూడ్చకుండా దాదాపు 15 రోజులు పైగా అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ గుంతల్లో ప్రమాదవశాత్తు పిల్లలు, పెద్దలు గానీ పడితే కాలు గానీ చేయి గానీ విరిగి ఆస్పత్రిపాలు కావడం ఖాయమని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షనమే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రిటైర్డ్ లైన్‌మెన్‌ను పరామర్శించిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

వెల్దుర్తి,ఆగస్టు13,ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ పత్రిక పాత్రికేయుడు తాజ్‌బాబా తండ్రి రిటైర్డ్ లైన్‌మెన్ ఎస్.ఫకృద్దీన్‌కు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తగిలి పక్షవాతం వచ్చింది.గమనించిన కుటుంబసభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అతను మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మంగళవారం అక్కడికి చేరుకొని లైన్‌మెన్‌ను పరామర్శించి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను కోరారు.అతని కుటుంబసభ్యులు ఫరీద్,తాజ్‌బాబా,రోఫ్‌లకు ఆమె ధైర్యం చెప్పి ఏమైనా ఇబ్బందులు కలిగితే తాను ఉన్నానని వారికి భరోసా ఇచ్చారు.

కరాటేలో ప్రతిభ చాటిన బేతంచెర్ల విద్యార్థులు

బేతంచెర్ల, ఆగస్టు13, ప్రభాతవార్త: ఈనెల 10,11 తేదిల్లో తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అమేచ్యూర్ తైక్వాండో సంఘం నిర్వహించిన 9వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో బేతంచెర్ల విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభచాటి బంగారు, వెండి, కాంస్యం, రాగి పతకాలను సాధించినట్లు ఉమ్మడి కరూ ్నలు జిల్లా అమేచ్యూర్ తైక్వాండో సంఘం జిల్లా సెక్రటరీ పి.వెంకటేశ్వర్లు, కోచ్ నాగన్నలు మంగళవారం తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను స్థానిక శేషారెడ్డి హైస్కూల్ ఆవరణంలో అభినందిస్తూ మెడల్స్‌ను, సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఇందులో కిడ్స్ విభాగంలో అండర్-16 కేజి విభాగంలో జె.ప్రదీప్ బంగారు పతకం, సబ్ జూనియర్ విభాగంలో ఎన్.అమృత బంగారు పతకం, క్యాడెడ్ విభాగంలో మనిస్విని బంగారు పతకం, సబ్ జూనియర్ బాయ్స్ అండర్-38 కేజిల విభాగంలో వి.పూర్ణేంద్ర వెండి పతకం, డి.ఉత్తేజ్ కుమార్ రాగి పతకాలను, దివ్యశ్రీ బంగారు పతకం సాధించినట్లు వారు తెలిపారు. చిన్నారులు అతి చిన్న వయస్సులోనే ప్రతిభ చాటడడం పట్ల ఆయా పాఠశాలల అధ్యాపకులు, తల్లిదండ్రులు వారికి అభినందనలు తెలియజేశారు.

వ్యక్తి పై దాడి - కేసు నమోదు

బేతంచెర్ల, ఆగస్టు13, ప్రభాతవార్త:

పట్టణంలోని దుర్గాపేటకు చెందిన గజ్జి శ్రీనివాసులు అనే వ ్యక్తి పై అదే కాలనీకి చెందిన ముగ్గురు దాడి చేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీస్ అధికారులు మంగళవారం తెలిపారు. వివరాల మేరకు గజ్జి శ్రీనివాసులు గతంలో తన పై దాడిచేసిన ఘటన పై కేసు పెట్టాడని ఆ కేసు రాజీకి ఒప్పుకోవడంలేదని సాయి, మదన్, దుర్గ శివప్రసాద్ అనే వ్యక్తులు అర్థరాత్రి తన పై దాడి చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

16 నుంచి రెవిన్యూ సదస్సులు

వెలుగోడు, ఆగష్టు 13, ప్రభాతవార్తః ఈనెల 16 నుంచి వచ్చే నెల 20వ తేది వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. రెవిన్యూ సదస్సుల్లో రైతులు భూ సమస్యలు, రీ సర్వే సమస్యలు, 22ఏకు సంబంధించిన సమస్యలు, కౌలుకార్డులకు సంబంధించిన సమస్యలపై ఆర్జీలు ఇస్తే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. 16న రెగడగూడూరు, 20న వేల్పనూరు, 23న మోత్కూరు, 27న మాధవరం, 30న తిమ్మనపల్లి, వచ్చేనెల 3న అబ్దులాపురం, 6న గుంతకందాల, 10న వెలుగోడు, 13న గట్టు తాండ, 17న బోయరేవుల, 20 అయ్యవారిపల్లి గ్రామాల్లో రెవిన్యూసదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ వెల్లడించారు.

విద్యార్థులకు రక్షణలేని ఎడిపై పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : పిఎస్‌యు

కర్నూలు విద్య, ఆగష్టు 13, ప్రభాతవార్తః కర్నూలు జిల్లాలోని ఉన్న ఎడిపై పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ గోడౌన్, పె ట్రోల్ బంకు పక్కనే ఉన్న కూడ పాఠశాలను నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం పిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అయ్యన్న, జిల్లా కార్యదర్శి సురేష్‌లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సరైన విద్యాప్రణాళికలు పాటించకుండా పాఠశాల పక్కనే పెట్రోల్ బంకు ఉన్న పాఠశాలను నిర్వహిస్తు విద్యార్థుల భవిష్యత్తుతో అడుకుంటున్న ఎడిపై పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి సిబిఎస్ ఈ సిలబస్ పేరుతో ఫీజుల బోర్డు ఏర్పాటు చేయకుండా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తు విద్యార్థులకు సరైన వసతి సౌకర్యాలు కల్పించకుండా, ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ , టీచర్లకు నియమనిబంధనల ప్రకారం జీతాలు ఇవ్వకుండా నిర్వహిస్తున్న పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వేణు, నవీన్‌లు పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత తప్పనిసరి

పాములపాడు, ఆగష్టు 13, ప్రభాతవార్తః గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీఓ గోపికృష్ణ అన ్నారు. మంగళవారం స్థానిక చెత్త సంపద తయారీ కేంద్రం నందు సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ గోపికృష్ణ మాట్లాడుతూ పరిశుభ్రతతోనే గ్రామాల్లో ప్రజలందరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామాల్లో సేకరించిన చెత్తతో ఎరువులు తయారీచేసి రైతులకు విక్రయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డీ గంగాధర్, పివోటిలు జాకీర్, శివలింగం, నాగార్జున్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కేశవరెడ్డిస్కూల్లో విద్యార్థులకు తప్పిన పెనుప్రమాదము

నంద్యాల., అగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్సులో ఉన్న కేశవరెడ్డి స్కూల్లో విద్యార్థులకు పెనుప్రమాదము తప్పింది.మంగలవారము ఉదయం పాఠశాల్లో షార్ట్ సరూ ్కట్ కావడము మంటలు చెలరేగాయి. దీన్తిఓ విద్యార్థులు భయాందోళను గురియి బయటకు పరుగులు పెట్టారు. వరుసగా ప్రవేటు స్కూల యందు ప్రమాదాల సంఘటనలు జరుగుతుండముతో ప్రవేట్ పాఠశాలలంటే విద్యార్థులు తల్లిదండ్రులు బయపడున్నారు. మొత్తం మీద మొన్న శాంతినికేతన్,నిన్న కేశవరెడ్డి సూ ్కల్లో సంఘటనలు చోటు చేసుకోవడముతో నంద్యాల విద్యా వ్యవస్థపై పలు విమర్శలు వెల్లు వెత్తు చున్నాయి., ఇప్పటికైన విద్యాశాఖాదికారులు స ్పందించి ప్రవేటు పాఠశాలలోలమ తనికీలు మొదలు పెట్టి నిబందనల ప్రకారము ఉన్నాయో లేవో చూడాల్సిన అవసరము ఎంతైన ఉంది.

అంగన్‌వాడీ కేంద్రంలో అకస్మిక తనిఖీలు

నందవరం, ఆగష్టు 13, ప్రభాతవార్తః మండల పరిధిలోని గంగవరం గ్రామంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని తహశీల్దార్ శ్రీనివాసులు అకస్మికంగా తనిఖీ చేపట్టారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను, మెను పరిశీలించారు. అంగన్‌వాడీ కార్యకర్త గాయత్రీని తదితర అంశాల గురించి విశ్లేషించారు. అనంతరం అంగన్‌వాడీ బాల బాలికలకు మెను ప్రకారం ఏర్పాటు చేసిన ఆహారాన్ని భూజించారు. అనంతరం పిల్లలకు ఎలాంటి లోటు కలిగించకూడదని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో రెవిన్యూ అఫీసర్ జెర్మియా, విఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ పై ఎంపిపి ఇచ్చిన ఫిర్యాదులో పసలేదు

జూపాడుబంగ్లా, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల గ్రాంట్స్ నిధులను ఎంపిపి అనుమతి లేకుండా ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నూర్జాహాన్ దుర్వినియోగం చేశారని ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎంపిపి సువర్ణమ్మ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో విచారణ చేశారు. జూపాడుబంగ్లా మండలంలోని పి లింగాపురం గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద నిర్మించిన సిసి రోడ్డు, కల్వర్టుల పనులకు మండల గ్రాంట్స్ నిధులు 4 లక్షల రూపాయలు ఎలాంటి అనుమతి లేకండా మంజూరు చేశారని, అదే విధంగా 2019 సంవత్సరంలో సచివాలయ ఉద్యోగుల శిక్షణ కార్యక్రమానికి 66 వేల రూపాయలు డ్రా చేయడం జరిగిందని, తమ అనుమతిలు లేకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఎంపిడిఓపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది. పిఎంజిఎస్‌వై పథకం కింద లింగాపురం గ్రామానికి 10 లక్షలు మంజూరు కావడం జరిగింది. ఈ నిధులు వినియోగానికి సంబందించి ప్రత్యేకమైన బ్యాంకు అకౌంట్ తెరుచుకోకుండా మండల గ్రాంట్స్ అకౌంట్‌కు జమచేయడం జరిగిందని విచారణలో వెల్లడైంది. అదే విధంగా జాతీయ మానవహక్కుల కమిషన్ ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులు శిక్షణ కోసం ఖర్చుచేసిన రూ 66 వేల రూపాయలను డ్రా చేశారు. పై రెండు అంశాలకు సంబందించి నిధుల డ్రా విషయంలో ఎంపిపి అనుమతి అవసరం లేదని సిఈఓ తెలిపారు. ఎంపిడిఓ పై ఇచ్చిన ఫిర్యాదులో పసలేదన్నారు, సమగ్రమైన నివేధికను జిల్లా కలెక్టర్ సమర్పిండం జరుగుతుందని ఆయన విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జాహాన్, ఎంపిపి సువర్ణమ్మ,లింగాపురం సర్పంచ్ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల మెరుగైన అభివృద్ధే లక్ష్యం

కొత్తపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్తః మండలంలోని గ్రామాల మెరుగైన అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఎంపీడీఓ దాసరి మేరి అన్నారు. ఆమె మంగళవారం మండల ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో మడకశిర మండలానికి బదిలీపై వెళ్లి మరళా ఇదే మండలానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు పాటుపడతానన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సహాయ సహకారంతో సమస్యలు లేకుండా గ్రామాల అభివృద్ధి చేస్తామన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పాములపాడు, ఆగష్టు 13, ప్రభాతవార్తః పౌష్టికాహారంతోనే గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వేంపెంట గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేంపెంట గ్రామ పంచాయితీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు బాలసంజీవి ప!ష్టికాహారం కిట్లను ఆమె పంపిణి చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాణిక్యమ్మ మాట్లడుతూ ప్రభుత్వం బాలసంజీవని పథకం ద్వారా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక పదార్థాలు చిక్కిలు, రాగిపిండి, ఖర్జూర, అటుకులు అందించడం జరుగుతందని పేర్కొన్నారు. కిశోర బాలికలకు కూడ పౌష్టికాహారం పంపిణి చేశామని చెప్పారు. ప్రతిఒక్కరు మిటమిట్లతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రతే ్యక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు పద్మావతమ్మ, వెంకటేశ్వరమ్మ, భాగ్యలక్ష్మీ, రహమత్ బీ, నాయకులు దానమయ్యలు పాల్గొన్నారు.

శాంతిభద్రతలు కాపాడేందుకు సహకరిస్తాం..!

- టిడిపి మండల అధ్యక్షుడు ఈరన్న

పెద్దకడుబూరు,ఆగస్టు 13,ప్రభాతవార్త : పెద్దకడుబూరు మండల ఎస్ఐగా భాద్యతలు చేపట్టిన నూతన ఎస్ఐ నిరంజన్‌రెడ్డికి మండలంలో శాంతిభద్రతలు కాపాడే విషయంలో సహకరిస్తామని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని టిడిపి మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న అన్నారు. వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులతో కలిసి ఎస్ఐ నిరంజన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు కాపాడే విషయంలో ఎస్ఐకు తమవంతు సహకారం అందిస్తామని ఎవరు అనవసరంగా ప్రజలను ఇబ్బంది పెట్టినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ నిరంజన్‌రెడ్డిని కోరామన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన హనుమాపురం,హెచ్ మురవని, చిన్నకడుబూరు,చిన్నతుంబళం,బసలదొడ్డి,కంబలదిన్నె తదితర గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లామన్నారు. టిడిపి సీనియర్ నేత బొగ్గుల ఏసేపు,పులికనుమ సత్య,బాపులదొడ్డి నర్సిరెడ్డి,గవిగట్టు నాగరాజు,లక్ష్మిరెడ్డి,కల్లుకుంట తాయన్న,మేకడోన రాఘవరెడ్డి,చిన్న తుంబళం నర్సింహులు,నరసప్ప,బసలదొడ్డి అయ్యప్ప,వీరేష్,రమేష్,రామిరెడ్డి,యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మాధవరం(మంత్రాలయం),ఆగస్టు 13,ప్రభాతవార్త: మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన మామిడి జాన్ అనేవ్యక్తి మృతిచెందడం బాధాకరమనిటిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు.మంగళవారం మృతిచెందిన జాన్ కుటుంబాన్ని పరామర్శించారు.ముందుగా జాన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జాన్ కుటుంబ సభ్య లకు అంత్య క్రియల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం చేశారు.కుటుంబ సభ్యులకు ధర్యం చెప్పారు.భవిష్యత్‌లో జాన్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

రైతులు పంటనమోదు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి జ్యోతికుమార్

పగిడ్యాల, ఆగస్టు, 13,ప్రభాతవార్త : మండలంలోని రైతులు 2024-25సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ఈ -పంట అనే కార్యక్రమం ద్వారా రైతులసేవ కేంద్రాలయందు పంటనమోదు చేయడం జరుగుతుందనీ మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్ తెలిపారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్ మాట్లాడుతూ రైతులు ఏపొలిమేర నందు అయితే పంటలు సాగుచేసుకున్నారో ఆపొలిమేరలో ఉన్న రైతుసేవ కేంద్రానికి 1బి, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్స్‌లతో వెళ్లి తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. పొలం కౌలుకు తీసుకుని కౌలు కార్డు (సిసిఆర్‌సి) కలిగిన రైతులు కూడా పంటనమోదు చేసుకోవాలనీ దీనికోసం కౌలు కార్డు జిరాక్స్‌తో రైతుసేవ కేంద్రాన్ని సంప్రదించాలనీ రైతులు తమ పంటను తప్పనిసరిగా ఈ-పంటనందు నమోదు చేసుకోవాలన్నారు. పంటనమోదు చేసుకున్నరైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చేరాయితీలకు రైతులు అర్హులు అవుతారన్నారు. కావున ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలనీ మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్ కోరారు.

వాటర్ సప్లై గ్యాప్ అనలైజ్ సర్వేను పరిశీలించిన కమీషనర్

ఆదోని,ఆగస్టు 13,ప్రభాతవార్త : పట్టణంలోని 27వ వార్డు నందు జరుగుతున్న వాటర్ సప్లై గ్యాప్ అనలైజ్ సర్వేను మున్సిపల్ కమీషనర్ రామచంద్రరెడ్డి మంగళవారం పరిశీలించారు. పట్టణంలో అన్ని గృహాలకు ఇంటి పన్ను కలిగి ఉన్న ప్రతి ఇంటికి వాటర్ ట్యాప్ కనెక్షన్ ఉందా లేదా అని తెలుసుకోవడమే

చెరువు కింద విద్యుత్ మోటార్లు తొలగిస్తే ఆత్మహత్యలే..

- ఇప్పటికిప్పుడు మోటార్లు తొలగించం.. జిల్లా కలెక్టర్ హామీ

మిడుతూరు, ఆగస్టు13, ప్రభాతవార్త; మద్దిగుండం చెరువు కింద సాగునీరు సరఫరా చేసే విద్యుత్ మోటార్లను తొలగిస్తే తాము మూకుమ్మడిగా ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని రైతులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మంగళవారం మిడుతూరు మండలంలోని మద్దిగుండం చెరువు కింద సాగునీరు వాడుకునే విషయంలో గ్రామాల్లోని రైతుల మధ్య సమస్య నెలకొంది. ఈ సమస్య జిల్లా కేంద్రం వరకు పాకింది. రెండు రోజుల క్రితం చెరువు కింద సుంకేసుల గ్రామానికి చెందిన రైతులు విద్యుత్ మోటార్ల ద్వారా సాగునీరు వాడుకుంటున్నారని, ఇందువల్ల తమ పొలాలకు నీటి కొరత ఏర్పడిందని, అక్రమ మోటార్లను తొలగించాలంటూ జలకనూరు గ్రామానికి చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆశ్రయించారు. ఈ విషయంలో విచారణలో భాగంగా గత సోమవారం అధికారులు చెరువు వద్దకు చేరుకుని విచారిస్తుండగా జలకనూరు, సుంకేసుల గ్రామాల రైతుల మధ్య తోపులాట జరిగి కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అయితే అంతటితో సమస్య కొలిక్కి రాలేదు. మంగళవారం సుంకేసుల, చింతలపల్లి గ్రామాలకు చెందిన రైతులు నంద్యాల జిల్లా కేంద్రంలోని జలవనరులశాఖ

కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. చెరువు కింద సాగునీటి సరఫరాతో తమపంటలు వేసుకున్నామని మోటార్లు తొలగిస్తే తమ పంటలు నాశనమయిపోతాయని, అధికారులు మోటార్లు తొలగించే ప్రక్రియకు పూనుకుంటే తాము ఆత్మహత్యలు చేసుకుంటామంటూ రైతులు ఆందోళన చేపట్టారు. అనంతరం రైతులు జిల్లా కలెక్టర్ రాజకుమారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇప్పటికిప్పుడు చెరువు కింది మోటార్లు తొలగించమని అన్నారని రైతులు తెలిపారు. ముఖ్యంగా చెరువుకు సంబంధించిన తూముల మరమ్మతులు చేపట్టే చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే మోటార్లు తొలగిస్తే చెరువు కింద వేసిన పంటలు నాశనమవుతాయని దీనిపై మీరు ఆందోళన చెందాల్సిన పనిలేదని, మీరు కూడా రైతులే కదా అని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని, సుంకేసుల, చింతలపల్లి గ్రామాల రైతులు తెలిపారు. ముఖ్యంగా చెరువు కింద మేము పొలాలకు మాత్రమే నీరు వాడుకుంటున్నాము గానీ ఫ్యాక్టరీలకు, వ్యాపారాలకు వాడుకోవడం లేదన్నారు. అలాంటప్పుడు చెరువు నీరు పొలాలకు వాడుకుంటే తప్పేముందని రైతులు ప్రశ్నిస్తున్నారు. జలకనూరు గ్రామానికి చెందిన రైతులు ఎస్ఆర్ బీసీ కాల్వకు మోటార్లు వేసి పొలాలకు నీరు వాడుకోవడం లేదా అని సుంకేసుల, చింతలపల్లి గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎఎసార్బీసీ కాలువలకు ఏర్పాటు చేసుకున్న మోటార్లను తొలగించాలంటే జలకనూరు గ్రామ రైతులు ఒప్పుకుంటారా అని, వారు రైతులే మేము రైతులే అందరం రైతులమేనన, వర్షాలు సక్రమంగా పడకపోవడం వల్ల సాగునీటి సమస్య ఎంత తీవ్రస్థాయిలో ఉందో ప్రతిఒక్కరికీ తెలుసునని రైతులు అన్నారు. మరి ఉన్నతాధికారులు ఈ సమస్యపై ఎలాంటి నిర్ణయం తీసుకొని ఆయా గ్రామాల్లో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

వార్త విలేకరిపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తి వేయాలి

- ఎస్పీకి వినతి పత్రం - పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

నంద్యాల,ఆగష్టు 13,ప్రభాతవార్త: బనగానపల్లి వార్త విలేకరి ఎస్.రామదాసురెడ్డి, అతని కుమారుడు గౌరిశంకర్‌పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని ఏపియూధభ్యూజె నాయకులు మంగళవారం జిల్లా ఎస్పీ ఆధిరాజ్ సింగ్‌రాణాకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల బనగానపల్లె మండలం జ్వాలాపురం గ్రామంలో నాగశిరేఖ అనే మహిళ ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడ నిర్మాణం చేపట్టడంతో స్తానికుల ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయితీ అధికారి జ్వాలాపురం గ్రామం వెళ్ళి అక్రమణలు పరిశీలించి విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇదే విషయాన్ని వార్త దిన పత్రికలో విలేకరి వార్తగా రాయటం జరిగింది. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న సంభంధిత మహిళ వార్త విలేకరిపై కక్షసాధింపు చర్యతో ఇద్దరిపై బనగానపల్లె పోలీసు స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేయించందని ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయడంపై జిల్లా ఏపిధభ్యూజె శాఖ తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు ఆదేశాల మేరకు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్యాంసుందర్‌లాల్ ఆధ్వర్యంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిఇక్ మీడియా అధ్యక్ష కార్యదర్శిలు చలంబాబు,మధుబాబు, ఉస్మాన్‌బాష జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం ఇవ్వగా ఎస్పీ సానుకూలంగా స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వార్త ఇన్‌చార్జ్ నాగవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టుకు పక్కాగా.. ఏర్పాట్లు చేయండి

కర్నూలు మున్సిపల్, ఆగష్టు 13, ప్రభాతవార్తః నగరంలోని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను నగరపాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్ ఆదేశించారు. మంగళవారం పరేడ్ మైదానాన్ని అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. నగరపాలకకు సంబంధించి నీటి సరఫరా, పారిశుద్ధ్య పనులకు సంబంధించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంఈ షాకిర్, సెక్రెటరీ నాగరాజు, ఏఈ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

హర్‌ఘర్ తిరంగ..ర్యాలీ

నంద్యాల, అగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి నంద్యాలలో ఎడిఎ కూటమి అధ్వర్యంలో బిజేపి పార్లమెంటు కోఅర్డినేటరు అబిరుచి మధు నేతృత్వంలో హర్‌ఘర్ తిరంగి ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయంయ బిజేపి పార్టి కార్యాలయంలో వద్ద జెండా ఊపి ర్యాలీని అబిరుచి మధు ప్రారంబించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపు నిచ్చారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన డిఎస్పీ సోమన్న

ఆదోని,ఆగస్టు 13,ప్రభాతవార్త ఇటీవల ఆదోని డిఎస్పీగా నూతనంగా భాద్యతలు చేపట్టిన సోమన్న మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ చాంబర్ నందు సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఆదోని డివిజన్‌లో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ సూచించారు.

మహిళా విభాగపు నూతన ఓపీని ప్రారంభించిన సబ్‌కలెక్టర్

ఆదోనిలీగల్, ఆగస్టు13, ప్రభాతవార్త; ప్రభుత్వ జనరల్‌ఆస్పత్రిలోని నూతన బ్లాక్‌ను మహిళా విభాగపు నూతన ఓపీ నమోదు కౌంటర్‌ను మంగళవారం సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించడం కోసమే మహిళా విభాగపు నూతన ఓపీ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సబ్‌కలెక్టర్ సూచించారు. అనంతరం ఆస్పత్రిలో సైటోపథాలజీ, మైనర్ ఓటీ ల్యాబ్‌లను, ఆస్పత్రి పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బైకును డీ కొట్టిన బస్సు.. వ్యక్తి మృతి

నంద్యాల, అగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి :

నంద్యాల పట్టణ శివారుల్లో ఉన్న అటో నగరు వద్ద మోటారు బైకును కాలేజి బస్సు డీ కొట్టడముతో వైయస్ నగరుకు చెందిన శ్రీనివాసులు (35) అనే అక్కడిక్కడే మృతి చెందడాదని పోలీసులు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల పట్టణంలోని వైయస్ నగరుకు చెందిన శ్రీనివాసులు శాంతిరాం అసుపత్రిలో బార్‌బర్‌గా పని చేస్తుఉన్నాడు అందులో బాగంగా రోజులు మాదిరగనే ఉదయం అసుపత్రికి వెళ్లి రాత్రి 6గంటలు దాటిన తర్వాత ఇంటికి వస్తుండగా అర్‌జియం కాలేజి బస్సు అతని మోటారు బైకును డీకొట్టింది. దీనితో శ్రీనివాసులు అక్కడిక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు జీవితాలతో చెలగాటం..!

: మత్తు వదలి తనికీలు చేయండి సారూ.. : ప్రవేటు స్కూళ్ల అనుమతులు బహిర్గతం చేయండి

నంద్యాల, ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి నంద్యాల ప్రవేటు విద్యాలయాల్లో వరుస సంఘటనలో విద్యార్థులు,వారి తల్లిదండ్రు భయాందోళను చెందుతునే ప్రవేటు పాఠశాలలు ఇచ్చే పైసామే పరమాత్మ అనే దానిని మాని విద్యార్థులు జీవితాలను కాపాడాలని విద్యార్థుల, తల్లిదండ్రులు విద్యాశాఖాదికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. నంద్యాల పట్టణంలో వరుస సంఘటనలు చోటు చేసుకు ంటున్న తరుణంలో విద్యా శాఖాదికారులపై ప్రజలనుండి అరోపనులు వెలువెత్తు చున్నాయి. రెండు చోట్ల విద్యార్తులు ప్రాణాపాయం నుండి తప్పించుకునాక్నరు. వారి తల్లిదండ్రు చేసుకున్న పుణ్యము వల్ల వారు బ్రతికి బట్టకట్టారు. కాలేజిలో, పాఠశాల్లో కొందరు యాజమాన్యం కక్కుర్థి పడట ముతోఒ కొన్ని దురదుష్ట సంఘటనలు జరుగుతున్నాయి. కాస్త ఖర్చుపెట్టి ఇబ్బందులు లేకుండా చేయాల్సిన యాజమాణ్యంతో పాటు విద్యావాఖాది కారులపై కూడా విమర్శలు చేస్తున్నారు. ఇటీవల యస్‌డిఅర్‌లో పుడ్ పాయిజన్ కావడముతో 40 విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. యస్‌డిఅర్ఓ పాఠశాల్లో పుట్టిన రోజు వేడుకల్లో చికెన్ బిర్యానీ తిన్న విద్యార్థులు దాదాపు 100మంది అస్వస్థతకు గురైనా యాజమాన్యము కనీసము విద్యార్థులు తల్లిదండ్రులకు సమాచారము ఇవ్వకుండా గుట్టుగా వారి క్యాంపస్‌లోనే కొందరు ్నవేటు వైద్యులతో చికిత్సలు నిర్వహించారు, సైపెచ్చు యస్‌డిఅర పాటవాల నిర్వాహకులు కొందరు ఇక్కడ 2వేల మంది తిన్నారు వారిక ఏమి కాలేదని సర్ది చెప్పుకోన్నారని సమాచారము.అంత మంది విద్యార్తులకు అస్వస్థతకు గురి అయిన విషయాన్ని యాజామాన్యం గోప్యంగా పెట్టినా బహిర్గతము చేయడముతో రాత్రి అక్కడికి చెరుకున్నారు. అ పాఠశాలకు రాజీయ అండ దాండలు ఉంటముతో అందరికీ అన్ని సమకూర్చడము రెండు మూడు రోజుల్లో పరిస్థితి సద్దుమనిగింది. మరో సంఘనలో పాఠశాలశాంతినికేతన్‌లో పైకప్పు పెచ్చుఉలూడి 10నుండి 15మంది విద్యార్థీలకు గాయాలు అయ్యాయి. దీనితో ఎవరికి తెలియకుండా ప్రవేటు అసుప త్రిలో చికిత్సలు చేయించారు. విషషయం కాస్త బయటకు పొక్కడము తల్లిదండ్రు విలేకర్లు అక ంకడి చేరుకున్నారు. దీనితో తల్లిదండ్రులు ఒక్క సారిగా భయాందోళన చెందారు.ఏవరి పిల్లలను వారు ఇళ్లకు తీసుకుని వెళ్లడము జరిగింది.అదే రోజులు సాయంత్రముబాలాజీ క్ప్లాక్సులు కేశవరెడ్డి ఏసి క్యాంపస్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగిందతి.అక్కడికి విలేకర్లు వెళ్లి యాజమాణ్యం ఏమి జరుగులేదని కప్పి పుచ్చుకునే యత్నము చేశారు. విదా ర్థులు పరుగులు పెట్టడం తల్లిదండ్రులు విషయం తెలుసుకుని అక్కడ్కిఇ చేరుకోవడముతో చేసేది ఏమి లేక జరిగిన విషయాన్ని వెల్లగక్కారు. విద్యుత్ శాఖ అదికారులు రావడముతో పెద్ద ఎత్తున ప్రమాదము తప్పింది. నంద్యాల కేంద్ర బిందువు కావడముతో మంచి విదా అందిస్తున్నది దూర ప్రాంతాల నుండి విద్యార్థులు నంద్యాల్లో చదువుకుంటు న్నారు ఎందరో విద్యార్థులు ఇక్కడే చదువుకొని ప్రవేటు, ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకున్నారు. కొందరు విదేశాల్లో సెటిల్ అయ్యారు కూడా వరుస సంఘటన లతో నంద్యాల విద్యాశాఖాదికారులపై విమర్శలు గుప్పుమంటున్నాయి. విద్య అనేది ఒక వ్యాపారముగా మారింది. యాజమాణ్యాలు చేస్తున్న ప్రచారాలకు విద్యార్థులను ఆకర్శిస్తున్నాయి.దీనితో ఇది ఒక వ్యాపారము అయింది. ప్రభుత్వ నిబందనలు మోరకు పాఠశాల,కాలేజిల్లో కొన్ని కుడా అమలుకావు.ఏ పాఠశాల కాలేజిలో ఏమున్నది అన్న చందాన సౌకర్యాలు లేక పోయిన విద్యాశాఖ అదికారులు అమ్యాలకు అటవాటు పడి అనుమతులు ఇస్తున్నారో అరోపనలు వినిపిస్తున్నాయి. కొన్నింటిక నేటికి అనుమతులు లేకుండా నడుస్తున్నా అదికారులు పట్టించుకుంటే ఒట్టు మరీ విద్యాశాఖ పరదిలో ఎన్ని ప్రవటేఉ పాఠశాలు ఎన్ని ప్రవేటు కాలజిలకు

అనుమతులు ఉన్నాయో ప్రవ్నించే విలేకర్లతకు సమాదానము రాదు. రేకులు, తడికెలు షెడ్డు ఉన్నా పట్టించుకోరు బస్సులోల విద్యార్తులు అదికముగా ఉన్నా పట్టించుకోరు. కొన్ని పాఠశాల, కాలేజిల వద్ద విలేకర్లు పోటోలు తీయాలంటే ప్రవేటు సైన్యం వెంటపడి పోటులు డిలిట్ చేసేంతవరకు వదిలిప్పెరు కొందరు ఎవరూ వెల్లకుండా అంక్షలు పెట్టడము విశేషము. తపు చేయక పోతే మీడియాపై ఎందుకు ఇలా ప్రవర్థించాలి.నంద్యాలలో తనికీలు చేయక పోవడము ప్రదాన కారణంఫీజులు అదికముగా తీసుకుంటున్నా పుస్తకాలు మెటి రియల్స్ విక్రయిస్తున్న ప్రభుత్వం నిబందనలు లేక పోయిన పట్టించుకోక పోవడము విశేషము పాఠశాల కాలేజిల రెసిపల ్సకు మాత్రము వారు చెప్పిందే శాసనము అనే విమర్శిలు న్నాయి.ఈ మూడు సంఘటనలతో అయిన విద్యాశాఖ మేల్కొవాలలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

శ్రీశైలక్షేత్రంలో చిరుతపులి సంచారం

శ్రీశైలం ప్రాజెక్టు,ఆగస్టు13,ప్రభాతవార్త శ్రీశైలదేవస్థానంలో పాతళగంగ మెట్ల మార్గంలో సహాయ కార్యనిర్వహణాదికారి మొహన్ ఇంటి ప్రహరి గోడపై నడుచుకుంటూ చిరుతపులి వచ్చి కుక్కను ఎత్తుకెళ్లిన దృష్యాలు తెల్లవారుజామున సిసి కేమేరాలో రికార్డు అయ్యాయి.రాత్రి వేళ్లలో చిరుత సంచారంపై ఎటువైపు నుండి వచ్చి చిరుతపులి దాడి చేస్తేదేమోనని స్థానికుల్లో భయెందళన మొదలైంది.దినిపై అటవీశాఖ అధికారులు చోరవ చూపాలని భక్తులు కోరుతున్నారు.

మేయర్, కమిషనరుతో ఎమ్మెల్యే గౌరు బేటి

కర్నూలు మున్సిపల్, ఆగష్టు 13, ప్రభాతవార్తః కర్నూలు మున్సిపల్ ఆఫీసులో నగర మేయర్ బి వై రామయ్య, కమిషనరు పివి రామలింగేశ్వర్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కర్నూలు మున్సిపాలిటి ప్రజల సమస్యలను సిఎం చంద్రబాబు దృష్టికి జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం రూ.22 కోట్లు మంజూరు చేసి, ముందుగా రూ.9 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

వరదముంపు గ్రామాలను పరిశీలించిన తహశీల్దార్

నందవరం, ఆగష్టు 13, ప్రభాతవార్తః తుంగభద్ర డ్యామ్ 19వ గేటు గొలుసు తెగిపోవడంతో తుంగభద్ర నదికి నీటి ఉధృతి పెరిగిన దృష్ట్యా నది పరివాహక గ్రామాలను జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు తహశీల్దార్ కె శ్రీనివాసులు (ఎస్‌డిఆర్ఎఫ్) స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ స్పోర్ట్స్ బృందం పరిశీలించారు. మంగళవారం మండల పరిధిలోని కైరవాడి, గంగవరం, జోహరాపురం, పెద్దకొత్తిలి, చిన్నకొత్తిలి, నాగలదిన్నె, గురజాల, రాయచోటి గ్రామాల్లో వారు పర్యటించి తుంగభద్ర నది ఒడ్డుకు ఎవరు వెళ్లకూడదని ఆదేశాలు జారీచేశారు. అనంతరం అయా గ్రామాల ప్రజలకు నీటి ఉధృతి గురించి తెలియపరిచారు. ఈకార్యక్రమంలో ఎస్‌డిఆర్ఎఫ్ బృందం 11 మంది అధికారులు, మండల రెవిన్యూ అఫీసర్ జెర్మియా, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్ స్వామి, విఆర్వో రాఘవేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తయారీ కేంద్రాలపై పోలీసు, సెబ్‌శాఖ దాడులు

: 600ల లీటర్ల బెల్లం ఊట, 10లీటర్ల నాటుసారా ధ్వంశం
: సెబ్‌శాఖ సిఐ మారుతి రావు, ఎస్ఐ రాజశేఖర్

ఆత్మకూరు,ఆగష్టు13,ప్రభాతవార్త: నాటుసారా తయారి కేంద్రాలపై సెబ్‌శాఖ అధికారుల ఆద్వర ్యంలో మంగళవారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ పరిధిలో ఉన్న అడవి సమీపంలో పంట పొలాలో బెల్లం ఊట 600ల లీటర్లు, నాటుసారా 10లీటర్లను ధ్వంశం చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఆత్మకూరు సెబ్‌శాఖ సిఐ మారుతిరావు, ఎస్ఐ రాజశేఖర్‌లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా తయారవుతున్న నాటుసారా నిర్మూలనపై సెబ్‌శాఖ అధికారులు దాడులు కొనసాగించేందుకు శ్రీకారం చుట్టారు. నంద్యాల జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీసు ఆదిరాజ్‌సింగ్ రానా, ఆడిషినల్ సూపరిడెంట్ ఆఫ్ పోలీసు ప్రవీన్‌కుమార్ ఆదేశాల మేరకు నాటుసారా నిర్మూలనపై దాడులు విస్తృతంగా కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారాకు బానిసలుగా మారీ యువత ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలలో అడవికి సమీపంలోని వాగులు, వంకలు, పంట పొలాల గట్లపై నాటుసారా తయారి కేంద్రాలపై అవకాశం కల్పిస్తే రైతులపై, సారాయి తయారు చేసే నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామని ఘాట్‌గా హెచ్చరించారు. ఏదైన అక్రమ సారా విక్రయాలు కొనసాగితే వెంటనే సబ్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకరావాలని సెబ్‌శాఖ సిఐ మీడియాకు వెల్లడించారు. ఈ దాడులో కానిస్టేబుల్ జగదీస్, రమేష్, లింగస్వామి, మౌళాలి, తదితరులు పాల్గొన్నారు.

అటోను డీ కొట్టిన లారీ తీవ్రగాయలుపాలైన.. ఇద్దరు యువకులు

నంద్యాల, అగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల జిల్లా పాణ్యం డొంగు వద్ద అటోను లారీ డీ కొట్టడము జరిగింది.దీనితో అటో నుజ్జు నుజ్జుగా మారి అ ందులో ఉన్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి.పాణ్యం డొంగు వద్ద అగి ఉన్న అటోను డిసియం లారీ వేగముగా వచ్చి డీ కొట్టంది. దీనితో అందులో ఉన్న ఇద్దరు యవకులకు తీవ్రగాయాలు అయాయి. పరిస్థితి విషమించడముతో మెరుగైన వైద్యము కోసం నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించారు.

తుంగభద్ర డ్యాంను పరిశీలించిన మంత్రులు

ఆలూరు,ఆగస్టు 13,ప్రభాతవార్త కర్ణాటక రాష్ట్రంలోని హోస్పేట వద్ద ఉన్న తుంగభద్ర డ్యాంను ఏపి రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక,వాణిజ్య పన్నుల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,ఏపి జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు,అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్,కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, కర్నూలు ఎంపి పంచలింగాల నాగరాజు,గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండ్రోజుల క్రితం తుంగభద్ర డ్యాం 19వ గేటు చైన్‌లింక్ తెగి వరదనీటి ప్రవాహంలో కొట్టుకుపోయిందన్నారు. దీంతో డ్యాం నుండి నీరు దిగువకు వస్తున్నందున నీరు వృధా కాకుండ వెంటనే బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని బోర్డు అధికారులను ఆదేశించారు.

పంట చివరిదాకా నీరందించే బాధ్యత నాదే..

- మీరు చెప్పేది న్యాయమైనది...
- డీఎస్పీ రామాంజనేయ నాయక్

మిడుతూరు, ఆగస్టు13, ప్రభాతవార్త; మండలంలోని జలకనూరు, సుంకేసుల గ్రామాల్లో మద్దిగుండం సాగునీటి వాడుకోవడంలో నెలకొన్న సమస్యలపై జలకనూరు, సుంకేసుల గ్రామాల్లో డీఎస్పీ రామాంజనేయ నాయక్, సీఐ కిష్టయ్య, ఎస్ఐ జగన్‌మోహన్ రైతులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకేసులలో డీఎస్పీ మాట్లాడుతూ మీ పంటలు చివరి దశకు చేరుకున్నందున ఆ పంటలు పూర్తి అయ్యేంతవరకు సాగనీఈరు అందుతుందని ఆ బాధ్యత నాదేనని చెప్పారు. అయితే ఈ విషయంలో ఇతర గ్రామాల రైతులతో ఎలాంటి గొడవలకు దిగకూడదని, శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగిస్తే చిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా మారుతాయన్నారు. కనుక ఎలాంటి గొడవలకు దిగకూడదని, మీ పంటలకు నీరు అందించే బాధ్యత నాదేనని, పంటకాలం పూర్తి అయ్యాక సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారం తీసుకుంటామన్నారు. అలాగే జలకనూరు గ్రామంలో మంగళవారం రాత్రి డీయస్పీ మాట్లాడుతూ మీరు న్యాయంగా ఉన్న చెరువు కింద ఒక గ్రామాల రైతులు పంటలు వేసుకోవడం వల్ల వారికి ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది కలగజేయడం పద్ధతి కాదన్నారు.అలాగే శాంతి భద్రతలకు ఇబ్బంది కలిగే చర్యలకు దిగితే సమస్యలు పరిష్కారం కావన్నారు. ఇంతలో రైతులు జోక్యం చేసుకొని చెరువు కింద మేము ఆయకట్టు దారులమని, సంవత్సరాలుగా పన్నులు కడుతూ పొలాలు కౌలుకు తీసుకొని లక్షలు పెట్టుబడి పెట్టి పంటలు పండించుకుంటుంటే వారు మోటార్లు వేసుకోవడం వల్ల పంట చివరికి మీరు అందకపోతే మా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చెరువు నీరు వాడుకోవడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయని, ఆ మేరకే ఎవరైనా రైతులు నడుచుకోవాలని, అంతేగానీ దౌర్జన్యంగా నీరు వాడుకుంటారమంటే మేము నష్టపోవడానికి సిద్ధంగా లేమన్నారు. ఏదేమైనా చెరువు కింద మోటార్లు తొలగించాల్సిందేనని జలకనూరు గ్రామ రైతులు కోరారు. ఈ పంట కాలం పూర్తి అయ్యాక మీ అందరికీ న్యాయం జరిగే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, అంతవరకు రైతులు సర్దుకోవాల్సిన పరిస్థితి ఉందని, ఎలాంటి గొడవలకు దిగకూడదని డీఎస్పీ సూచించారు.